| C – Needs support | If the pupils<br>❖ Find difficult to answer at all. | If the pupils<br>❖ Cannot read on their own. | If the pupils<br>❖ Make no attempt to answer | If the pupils<br>❖ Make no attempt to answer | If the pupils<br>❖ Feel difficult to answer even one task. | If the pupils<br>❖ Neither answer nor comprehend the grammatical exercises at the minimum level |

***Note: Teacher is flexible to award points at his / her discretion beyond the above information***

**How to award (Final) grade.**

Step - I : Teacher should award grades to the responses as per the suggestive table.

[Teacher is flexible in giving grades if anything lies beyond the information in the table].

**Step – II:**

- Allocation of points to the grades.

  $A^+$ - 4
  A - 3
  $B^+$ - 2
  B - 1
  C - 0

**Step- III:** Take an average of the sum of the points against the grade and the numbers of questions under a particular given Academic standard.

Ex. Academic standard ---- Listening/ Speaking.

No. of question -------6

For Example: Achieved grades of a student in Six Academic Standards of English are given below:

| **Academic Standards No** | **Achieved Grade** | **Score** |
|---|---|---|
| I | B+ | 2 |
| II | B | 1 |
| III | A+ | 4 |
| IV | C | 0 |
| V | A | 3 |
| VI | B | 1 |
| Overall Grade | B+ | 11 |

$$\textbf{Computation of Subject Grade} = \frac{\textbf{Total Score}}{\textbf{No. of Academic Standards}}$$

$$= \frac{11}{6} = \textbf{1.8 (Round it to the nearest decimal) we get 2 points}$$

- The final grade obtained is $B^+$
- The same may be followed to all the questions / Answers and final grade can be given.

రాజీవ్ విద్యామిషన్ (యస్.యస్.ఎ) ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్
ప్రశ్నాపత్రాల తయారీకి సూచనలు గణితశాస్త్రం
(ప్రాథమిక స్థాయి)

1).మీకు ఇవ్వబడిన ప్రశ్నాపత్రాలు నమూనాలు మాత్రమే

2)గణితం లో గల విద్యాప్రమాణాలు {5 అంశాలు} ఆధారంగా ప్రశ్నాపత్రాన్ని రూపొందించు కోవాలి.

3). అధ్యాయాన్ని బట్టి విద్యాప్రమాణాల భారత్వం మారే అవకాశం వుంది దాన్ని దృష్టిలో వుంచుకొని ప్రశ్నాపత్రాన్ని రూపొందించు కోవాలి.

4).ప్రతి ప్రశ్నాపత్రం లో సాధ్యమైనంత వరకు అన్ని విద్యాప్రమాణ అంశాల ను పరిగణలోకి తీసుకోవాలి.

5).1,2 తరగతులకు సంబంధించి మౌఖిక ప్రశ్నలన్నింటిని ఒకే భారత్వం కలిగిన ప్రశ్నగా పరిగణించి (ఐదు పాయింట్ల స్కేలు) ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వాలి.

6).లక్ష్యాత్మక ప్రశ్నలు (జతపరచుట, ఖాళీలు పూరించుట) ఒకే భారత్వం కలిగిన ప్రశ్నలు గా పరిగణించి గ్రేడింగ్ ఇవ్వాలి.

7).ప్రతి ప్రశ్నకు $A^+$,A,$B^+$,B మరియు C (ఐదు పాయింట్ల స్కేలు) గ్రేడులు గా మూల్యాంకనం చేయవలసి వున్నది, ప్రతి ప్రశ్నకు 0 నుండి 4 పాయింట్ల గా పరిగణిస్తూ $A^+$ నుండి C వరకూ గ్రేడ్ కేటాయించవలెను.

8).లక్ష్యాత్మక ప్రశ్నలు ఒక విద్యాప్రమాణం కింద (ఐదు పాయింట్ల స్కేలు) కు అనుగుణంగా ఇచ్చినట్లయితే మూల్యాంకనం సులువుగా వుంటుంది.

9).టెర్మినల్ పరీక్ష కు 21/2 గంటల కాల పరిమితి కేటాయించాలి.

10).విద్యాప్రమాణల వారీగా గ్రేడులు నమోదు చేయడానికి వీలుగా ప్రశ్నాపత్రం ఉండాలి.

11) లక్ష్యాత్మక ప్రశ్నలలో 4 బిట్లు సరిగా చేస్తే 'A+' గాను, 3 బిట్లు సరిగా చేస్తే 'A' గాను, 2 బిట్లు సరిగా చేస్తే '$B^+$' గాను, 1 బిట్టు సరిగా చేస్తే 'B' గాను, అన్ని తప్పు చేసినా లేక అస్సలు రాయక పోయినా 'C' గా పరిగణించ వలెను.

రాజీవ్ విద్యామిషన్ (యస్.యస్.ఎ) ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్

ప్రశ్నాపత్రాల తయారి సూచనలు గణితశాస్త్రం

(U.P)

1.మీకు ఇవ్వబడిన ప్రశ్నాపత్రాలు నమూనాలు మాత్రమే

2.విద్యాప్రమణాల ఆధారంగా ప్రశ్నాపత్రాన్ని రూపొందించు కొవాలి (నవంబరు వరకు గల సిలబస్ నుండి ప్రశ్నాపత్రాన్ని రూపొందించు కొవాలి)

3. అన్ని అధ్యాయాలను సాధ్యమైనంత వరకు పరిగణనలోకి తీసుకోవాలి

4. అధ్యాయాన్ని బట్టి విద్యాప్రమాణాల భారత్వం మారే అవకాశం వుంది దాన్ని దృష్టిలో వుంచుకొని ప్రశ్నాపత్రాన్ని రూపొందించు కొవాలి

5. టెర్మినల్ పరీక్ష కు 2 1/2 గంటలు కాల పరిమితి కేటాయించాలి

6. పెద్ద ప్రశ్నలు, లఘు ప్రశ్నలు ,లక్ష్యాత్మక ప్రశ్నలు, ప్రశ్నలు వరుసక్రమంలో ఇవ్వాలి.

7. లక్ష్యాత్మక ప్రశ్నలు నాల్గింటిని ఒకె ప్రశ్న గా 3 ప్రశ్నలను ప్రశ్నాపత్రం చివరన ఎవ్వాలి(ఒక ప్రశ్న లో ని ౪ ప్రశ్నలు ఒకె విద్యాప్రమాణం లో వి ఇవ్వాలి)

8. ఏఏ ప్రశ్నలు ఏఏ విద్యాప్రమాణం కిందకు వచ్చాయో తెలుపునట్లు ప్రశ్నాపత్రం పై పట్టిక ఇవ్వాలి

9. ప్రతి ప్రశ్నకు $A^+$,A, $B^+$,B మరియు C (ఐదు పాయింట్ల స్కేలు) గ్రేడులు గా మూల్యాంకనం చేయవలసి వున్నది.

10. లక్ష్యాత్మక ప్రశ్నలు నాల్గింటిని గా భావించి గ్రేడింగ్ ఇవాలి.

11. లక్ష్యాత్మక ప్రశ్నలు (ఖాళీలు పూరించడం జతపరచడం బహుళైచ్చిక ప్రశ్నలు ... వంటివి )ఒకే విధమైనవి, ఒక విద్యాప్రమాణం కింద (ఐదు పాయింట్ల స్కేలు అనుగుణం గా ) ఇచ్చి నట్లైతే మూల్యాంకనం సులభంగా ఉంటుంది.

12. లక్ష్యాత్మక ప్రశ్నలు 4 బిట్సు సరిగా చేస్తే $A^+$ 3 బిట్సు సరిగా చేస్తే A 2 బిట్సు సరిగా చేస్తే బ $B^+$ 1 బిట్సు సరిగా చేస్తే B మరియు అన్ని తప్పు చేసిన లేక వ్రాయకున్నా C గ్రేడు ఇవాలి.

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి.ఉపాధ్యాయులుప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+, A, B+, B, Cగ్రేడులను ఇవ్వాల్సి వుంటుంది. వివిధ గ్రేడుల విలువలను ( గ్రేడ్ పాయింట్) ను కింది విధంగా గుర్తించి మొత్తం సబ్జెక్టు గ్రేడ్ ను నిర్ధారించాలి.

**పట్టిక –I**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి ( నుండి – వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| 'సి' గ్రేడ్ | 0 నుండి 0.49 వరకు | Need Help | 0 |
| 'బి' గ్రేడ్ | 0.5 నుండి 1.49 వరకు | Fair | 1 |
| 'బి+' గ్రేడ్ | 1.5నుండి 2.49 వరకు | Good | 2 |
| 'ఎ' గ్రేడ్ | 2.5 నుండి 3.49 వరకు | Excellent | 3 |
| 'ఎ+' గ్రేడ్ | 3.5 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్య చే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యా ప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడు ను నిర్ధారించాలి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# పరిసరాల విజ్ఞానం
# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ Points) ను కింది విధంగా మనం గుర్తుంచుకోవాలి.

**పట్టిక - 1 :**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 0.49 వరకు | Need Help | 0 |
| "B" గ్రేడు | 0.5 నుండి 1.49 వరకు | Fair | 1 |
| "B+" గ్రేడు | 1.5 నుండి 2.49 వరకు | Good | 2 |
| "A" గ్రేడు | 2.5 నుండి 3.49 వరకు | Excellent | 3 |
| "A+" గ్రేడు | 3.5 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. కొన్ని ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

**ఉదాహరణ : 1. విద్యాప్రమాణం గ్రేడు నిర్ణయం :** ఒక విద్యాప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినపుడు వాటికి వచ్చిన గ్రేడు A+, A, B+, B, Cగా గుర్తించబడ్డాయి. అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడును కింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | **7** |

విద్యాప్రమాణం గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$ = $\frac{7}{5} = 1.4$ ("బి" గ్రేడు - (పట్టిక-1 ఆధారంగా)

**గమనిక - :** ఒకే ప్రశ్న కింద 4 అంశాలను ఇచ్చినచో (ఉదా: మాదిరి ప్రశ్నపత్రంలో I (5), II, III, IV, V, VI, VII) ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు 4 బాగా రాస్తే A+,3 రాస్తే A, 2 రాస్తే B+, 1 రాస్తే B, ఏమీ రాయకుంటే C).

**ఉదాహరణ - 2 సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :**

ఒక సబ్జెక్టులో 6 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, B+, A, A+, C, C, గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | B+ | 2 |
| 3 | A | 3 |
| 4 | A+ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| 7 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 10 |

సబ్జెక్టు గ్రేడు = $\dfrac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} = \dfrac{10}{7} = 1.43 = B$ గ్రేడు

(పట్టిక-1 ఆధారంగా)

**ఉదాహరణ 3 : విద్యార్థి గ్రేడు నిర్ణయం :**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4 తరగతి గ్రేడు నిర్ణయం :**

ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 5 పాఠశాల గ్రేడు నిర్ణయం :**

ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## పరిసరాల విజ్ఞానము - మదింపు పత్రం తయారీకి సూచనలు

- డిశంబరు రెండవ వారము వరకు సిలబస్‌ను తీసుకోవడం జరిగింది.
- విషయావగాహనలో ఐదు ప్రశ్నలు ఇవ్వబడినవి. ఐదవ ప్రశ్నలో నాలుగు ఖాళీలు ఇవ్వబడ్డాయి. ఈ నాలుగు ఖాళీలను కలిపి ఒకే ప్రశ్నగా భావించి గ్రేడు ఇవ్వాలి.
- బొమ్మలు గీయడం అంశానికి సంబంధించి రెండు ప్రశ్నలు కూడా ఇవ్వవచ్చును.
- సమాచార నైపుణ్యాలకు సంబంధించి పాఠ్య పుస్తకంలో ఇచ్చిన పట్టికలలోని అంశాలు ఇవ్వబడ్డాయి.

❖ విద్యార్థులు సమాచారం సేకరించి నమోదు, విశ్లేషణ చేసినట్లయితే వాటి ఆధారంగా ఈ ప్రశ్నకు జవాబు రాయవలసి ఉంటుంది. సమాచార నైపుణ్యానికి సంబంధించి పాఠ్యపుస్తకంలోని పట్టికల నిర్వహణ, విద్యార్థులు దీని ద్వారా పొందిన అవగాహనను పరీక్షించడానికే ఈ ప్రశ్న ఇవ్వబడినది.

❖ ప్రశంస, ప్రశ్నించడం లకు సంబంధించి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ వాక్యాలు రాసేటట్లు చూడాలి.

❖ పాఠశాలలో / తరగతిలో ప్రయోగం నిర్వహించారో, లేదో తెలుసుకొనుటకు “చేసి చూడండి. చెప్పండి” అనే అంశాన్ని ఇవ్వడం జరిగింది. ప్రయోగంలో వాడిన పరికరాలు, ప్రయోగ నిర్వహణ విధానం, ప్రయోగ ఫలితాలు, పరిశీలనాంశాలను తెలుసుకునేట్లుగా ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.

❖ 3వ తరగతిలో పటనైపుణ్యాలకు చెందిన పాఠ్యాంశం చివరన ఉన్నందున ఆ విద్యాప్రమాణం కింద ప్రశ్నలు ఇవ్వలేదు.

## భారత్వ పట్టిక - 3వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| కుటుంబం | 1i | - | - | - | - | - | - | 1 |
| ఎవరేం పనిచేస్తారు | - | - | - | - | - | - | - | - |
| ఆడుకుందాం | - | - | - | - | - | - | - | - |
| జంతువులు - వాటి నివాసాలు | 1ii | - | - | - | - | - | - | - |
| మన చుట్టూ ఉన్న మొక్కలు | 1iii | - | - | - | - | 1 | - | 1 |
| ఆకులతో అనుబంధం | 1v | - | 1 | - | - | - | - | 1 |
| ఏమేమి మనం తింటాం | 1iv | - | - | 1 | - | - | - | 1 |
| ఆహారపు అలవాట్లు | - | - | - | - | - | - | - | - |
| మన గ్రామం | 1 | - | - | | 1 | - | - | 2 |
| రకరకాల ఇళ్లు | 1 | 1 | - | - | - | - | - | 2 |
| శుభ్రమైన ఇళ్లే అందమైన ఇల్లు | 1 | - | - | - | - | - | - | 1 |
| మట్టిలో చేసిన పదార్థాలు | 1 | - | - | - | - | - | - | 1 |
| **మొత్తం** | **5** | **1** | **1** | **1** | **1** | **1** | **-** | **10** |

➢ ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను కుటుంబం పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.

## భారత్వ పట్టిక - 4వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | - | - | - |
| మొక్కలు మరియు జంతువులు | 1 | 1 | - | - | 1 | - | - | 3 |
| మన ఆహారం | 1 | - | 1 | - | - | - | - | 2 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన దేశం | - | - | - | 1 | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | - | - | - | - | - | - | - | - |
| భారతదేశ చరిత్ర సంస్కృతి | 1 | - | - | - | - | 1 | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

- **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## భారత్వ పట్టిక - 5వ తరగతి

| విద్యాప్రమాణం/యూనిట్ | విషయావగాహన | బొమ్మలు గీయడం | చేసి చూడడం, చెప్పడం | సంచార నైపుణ్యాలు | ప్రశ్నించడం | ప్రశంస | పటనైపుణ్యాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | VI | VII | |
| మానవ శరీరం ఆరోగ్యం - పరిశుభ్రత | 1 | - | - | - | - | - | - | 1 |
| నాకుటుంబం | - | - | - | - | - | - | - | - |
| పని - ఆట | - | - | - | - | - | 1 | - | 1 |
| మొక్కలు మరియు జంతువులు | - | 1 | - | - | - | - | - | 1 |
| మన ఆహారం | 1 | - | 1 | 1 | - | - | - | 3 |
| మన నివాసం | 1 | - | - | - | - | - | - | 1 |
| మన ప్రయాణం | - | - | - | - | - | - | - | - |
| మన భూమి | - | - | - | - | - | - | - | - |
| ప్రపంచ శీతోష్ణస్థితి | 1 | - | - | - | - | - | 1 | 2 |
| మన ప్రభుత్వం | 1 | - | - | - | 1 | - | - | 2 |
| మొత్తం | 5 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 11 |

➢ **ఖాళీలకు సంబంధించిన ప్రశ్నలను మానవ శరీరం, ఆరోగ్యం పరిశుభ్రత పాఠ్యాంశంలోని మొత్తంలో చూపించడం జరిగింది.**

## 6, 7తరగతులుసామాన్య శాస్త్రముమరియు

## 8వ. తరగతి జీవ,భౌతిక రసాయన శాస్త్రములు.

# ప్రశ్నా పత్రముల రూపకల్పన క్రమం

1. సమ్మేటివ్ పరీక్ష 2 (షాణ్మాసిక పరీక్ష) కొరకు నవంబర్ 2012/డిశంబర్ 2012 మాసము వరకు గల సిలబస్ దృష్టియందుంచుకొని ప్రశ్నాపత్రములను రూపొందించడమైనది.
2. తయారు చేయబడిన ప్రశ్నాపత్రములు నామూనా కొరకు మాత్రమే
3. ప్రతి ప్రశ్నాపత్రం తయారీకి ముందుగా భారత్వ పట్టికను రూపొందించి ఇవ్వడమైనది.
4. ప్రశ్నాపత్రములను నిర్ధారించిన విద్యాప్రమాణాల ఆధారంగా తయారు చేయడమైనది.
5. విద్యా ప్రమాణాలు:
    - i) విషయావగాహన (Conceptual Understanding)
    - ii) ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం (Asking Questions and making hypothesis)
    - iii) ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు ( Experimentation and field investigations)
    - iv) సమాచార సేకరణ నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులు ( Information skills and projects)
    - v) బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం – భావప్రసారం (Communication through drawing and model making)
    - vi) అభినందించడం – సౌందర్యాత్మక స్పృహ కల్గిఉండటం, విలువలు (Appreciation and aesthetic sense and values)
    - vii) నిజజీవిత వినియోగం – జీవ వైవిధ్యం పట్ల సానుభూతి కలిగి ఉండటం ( Application to daily life and concern to biodiversity)
6. ప్రశ్నాపత్రంలో వ్యాసరూప, లఘురూప సమాధాన ప్రశ్నలు ఇవ్వబడినవి.
7. పాఠ్యపుస్తకం నందలి పాఠ్యాంశములు ఒక్కొక్క అంశమునకు ప్రాధాన్యత ఇచ్చున్ విధంగా లేదా కొన్ని విద్యాప్రమాణాల సాధనకు అనుగుణంగా వుండవచ్చును. కావున ఆయా ప్రాధాన్యతల కనుగుణంగా భారత్వం కేటాయించడం జరిగింది. .
8. ప్రశ్నాపత్రముల తయారీకి సమ్మేటివ్1 వరకు గల సిలబస్ నకు 40 నుండి 45 శాతం మరియు సమ్మేటివ్ -2 కొరకు అదనంగా పూర్తి కాబడిన సిలబస్కు 55 నుండి 60 శాతం ప్రాధాన్యత కల్పిస్తూ ప్రశ్నా పత్రములను తయారు చేయడం జరిగింది.
9. ప్రతి ప్రశ్నాపత్రం నందలి రోమన్ సంఖ్యలు విద్యాప్రమాణాలను సూచిస్తాయి.
10. సమ్మేటివ్2 ప్రశ్నా పత్రం తయారీ కొరకు అన్ని విద్యా విద్యాప్రమాణాలకు ప్రాధాన్యత వుండునట్లుగా చూస్తూ మొత్తంగా 20 ప్రశ్నలను ఈయటం జరిగింది.

11. విద్యాప్రమాణాలు : III) ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు మరియు IV) సమాచార సేకరణ ప్రాజెక్టు పనులకు మదింపు చేయుటకు పూర్తికాబడిన సిలబస్ నందలి తరగతి గదిలో జరిగిన లేదా నిర్వహించిన ప్రయోగాలు/ప్రాజెక్టు పనులలో విద్యార్థి పాత్ర, ప్రయోగ నైపుణ్యం, నివేదిక రూపకల్పన, దత్తాంశ సేకరణ మొదలగు అంశాలను పరిగణలోనికి తీసుకొని మదింపు చేసే విధంగా ప్రశ్నా పత్రములను తయారుచేయటం జరిగింది.
12. విద్యాప్రమాణాలు : VI) అభినందిచడం, సౌందర్యాత్మక స్పృహ – విలువలు, VII) నిత్యజీవిత అన్వయం, జీవవైవిధ్యం ప్రమాణాలలో విద్యార్థులు కనీసం 4 వాక్యాలు రాయగలిగితే A+ గాను, 3 వాక్యాలు రాయగల్గితే A గాను, 2 వాక్యాలు రాయగల్గితే B+ గాను, 1 వాక్యాలు రాయగల్గితే B గాను, పూర్తిగా తప్పు వ్రాసిన లేదా ఏమీ రాయలేకున్న C గాను పరిగణించాలి.
13. టర్మినల్ (సమ్మేటివ్) పరీక్షలకొరకు గం.2.30 ని.లు కాలపరిమితిని దృష్టి యందుంచుకొని ప్రశ్నాపత్రము తయారు చేయటం జరిగింది.

# సామాన్య శాస్త్రం

## జవాబు పత్రాల మూల్యాంకనం – గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి.ఉపాధ్యాయులుప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+, A, B+, B, Cగ్రేడులను ఇవ్వాల్సి వుంటుంది. వివిధ గ్రేడుల విలువలను ( గ్రేడ్ పాయింట్) ను కింది విధంగా గుర్తించి మొత్తం సబ్జెక్టు గ్రేడ్ ను నిర్ధారించాలి.

**పట్టిక –I**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి ( నుండి – వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| 'సి' గ్రేడ్ | 0 నుండి 0.49 వరకు | Need Help | 0 |
| 'బి' గ్రేడ్ | 0.5 నుండి 1.49 వరకు | Fair | 1 |
| 'బి+' గ్రేడ్ | 1.5నుండి 2.49 వరకు | Good | 2 |
| 'ఎ' గ్రేడ్ | 2.5 నుండి 3.49 వరకు | Excellent | 3 |
| 'ఎ+' గ్రేడ్ | 3.5 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్య చే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యా ప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడు ను నిర్ధారించాలి.
క్రింది ఉదాహరణను పరిశీలించండి:

**ఉదాహరణ1:**

విద్యాప్రమాణం గ్రేడ్ నిర్ణయం: ఒక విద్యా ప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినప్పుడు వాటికి వచ్చిన గ్రేడు A+,B,B+,C,C, గా గుర్తించ బడిన, అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడు ను క్రింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ ( పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 7 |

విద్యాప్రమాణం గ్రేడు=మొత్తం పాయింట్లు / విద్యా ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య

7/5=1.4 (గ్రేడు 'బి' పట్టిక 1ఆధారంగా)

గమనిక: ప్రశ్నా పత్రంలో ఒక ప్రశ్నక్రింద 4 అంశాలను ఈయటం జరిగింది. (లఘు సమాధాన ప్రశ్నలు) అటువంటి సందర్భంలో ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి ఆ ప్రశ్నకు గ్రేడు నిర్ధారించాలి. అనగా 4 సరైన సమాధానాలు వ్రాస్తే A+ గాను, 3 రాస్తే A, 2 రాస్తే B+ గాను, 1 రాస్తే B గాను, ఏమీ రాయకుంటే C గాను గ్రేడింగ్ ఈయవలసి వుంటుంది.

**ఉదాహరణ :2**

సామాన్య శాస్త్రం నందు గల 7 విద్యాప్రమాణాలు ఉన్నవి కనుక ఒక విద్యార్థికి వరుసగా A+, C, B, A, C, B, A గ్రేడులు వచ్చిన సందర్భంలో సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యా ప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | C | 0 |
| 3 | B | 1 |
| 4 | A | 3 |
| 5 | C | 0 |
| 6 | B+ | 2 |
| 7 | A | 3 |
| మొత్తం | | 13 |

సబ్జెక్టు గ్రేడు = మొత్తం పాయింట్లు / విద్యా ప్రమాణాల సంఖ్య

= 13/7 = 1.87 = B+ గ్రేడు ( పట్టిక 1 ఆధారంగా)

**ఉదాహరణ :3**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4**

తరగతి గ్రేడు నిర్ణయం: ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థుల సంఖ్య చే భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ: 5**

ఒక పాఠశాల లోని తరగతి వారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సాంఘికశాస్త్రం
# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ Points) ను కింది విధంగా మనం గుర్తుంచుకోవాలి.

**పట్టిక - 1 :**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 0.49 వరకు | Need Help | 0 |
| "B" గ్రేడు | 0.5 నుండి 1.49 వరకు | Fair | 1 |
| "B+" గ్రేడు | 1.5 నుండి 2.49 వరకు | Good | 2 |
| "A" గ్రేడు | 2.5 నుండి 3.49 వరకు | Excellent | 3 |
| "A+" గ్రేడు | 3.5 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. కొన్ని ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

**ఉదాహరణ : 1. విద్యాప్రమాణం గ్రేడు నిర్ణయం :** ఒక విద్యాప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినపుడు వాటికి వచ్చిన గ్రేడు A+, A, B+, B, Cగా గుర్తించబడ్డాయి. అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడును కింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 7 |

విద్యాప్రమాణం గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$ = $\frac{7}{5} = 1.4$ ("బి'' గ్రేడు - (పట్టిక-1 ఆధారంగా)

**గమనిక - 1:** భావనల అవగాహన, పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు కింద ఒకే ప్రశ్న కింద 4 అంశాలను ఇచ్చినచో (ఉదా: 7వ తరగతి మాదిరి ప్రశ్నపత్రంలో I (5), III (8), IV (12, 13) ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు 4 బాగా రాస్తే A+, 3 రాస్తే A, 2 రాస్తే B+, 1 రాస్తే B, ఏమీ రాయకుంటే C).

**గమనిక - 2 :** 7వ ప్రశ్నకు సంబంధించిన ప్రాజెక్టు పని పరీక్ష సమయంలో చేయడానికి ఉద్దేశించినది కాదు. ఆయా పాఠాల బోధనాభ్యసనంలో భాగంగా ఆయా ప్రాజెక్టులను విద్యార్థులచే నిర్వహింపజేసి, వారి ప్రదర్శనను, సంబంధిత గ్రేడును ఉపాధ్యాయులు నమోదు చేసి ఉండాలి. దానినే ఇక్కడ పరిగణనలోకి తీసుకోవాలి.

**ఉదాహరణ - 2 సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :**

ఒక సబ్జెక్టులో 6 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, B+, A, A+, C, C, గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | B+ | 2 |
| 3 | A | 3 |
| 4 | A+ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 10 |

సబ్జెక్టు గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} = \frac{10}{6} = 1.66$ = B+ గ్రేడు

**ఉదాహరణ 3 : విద్యార్థి గ్రేడు నిర్ణయం :**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4 తరగతి గ్రేడు నిర్ణయం :**

ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 5 పాఠశాల గ్రేడు నిర్ణయం :**

ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## సాంఘికశాస్త్రం - మదింపు పత్రం తయారీకి సూచనలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు యూనిట్ / సంగ్రహణ మూల్యాంకన పత్రాన్ని తయారు చేయడానికి ముందుగా భారత్వ పట్టిక ఈ క్రింది విధంగా రూపొందించుకోవాలి.

ఈ భారత్వ పట్టిక దాదాపుగా అన్ని మదింపు పత్రాలకు సమానంగా ఉండటం సమంజసంగా ఉంటుంది.

## భారత్వ పట్టిక - (యూనిట్ మదింపు పత్రం) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.5 శాతం | 3 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 12.5 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 12.5 శాతం | 1 |
| IV | సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | 12.5 శాతం | 1 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 12.5 శాతం | 1 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 12.5 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **8** |

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక - (సంగ్రహణాత్మక మదింపు) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.0 శాతం | 5 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 7 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 14 శాతం | 2 |
| IV | సామాజిక, సమకాలిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | 21 శాతం | 3 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 14 శాతం | 2 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 7 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **14** |

**ఇతి వృత్తాల భారత్వ పట్టికలు :** తరగతుల వారీగా (6, 7, 8) ఇతివృత్తాల నమూనా భారత్వ పట్టికలు క్రింద ఇవ్వటం జరిగింది.

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 6వ తరగతి

| క్ర.సం | ఇతివృత్తం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూమి - వైవిధ్యం | 3 | 1 | - | 1 | 1 | - | 6 |
| 2 | ఉత్పత్తి, మార్పిడి మరియు జీవనాధారాలు | 1 | - | - | 1 | - | - | 2 |
| 3 | రాజకీయ వ్యవస్థలు మరియు పరిపాలన | 1 | - | 1 | 1 | 1 | 1 | 5 |
| 4 | సామాజిక వ్యవస్థీకరణ - అసమానతలు | - | - | 1 | - | - | - | 1 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **3** | **2** | **1** | **14** |

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 7వ తరగతి

| క్ర.సం | ఇతివృత్తం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూమి - వైవిధ్యం | 2 | - | - | 1 | 2 | - | 5 |
| 2 | ఉత్పత్తి, మార్పిడి మరియు జీవనాధారాలు | 1 | 1 | 1 | 1 | - | 1 | 5 |
| 3 | రాజకీయ వ్యవస్థలు మరియు పరిపాలన | 2 | - | 1 | 1 | - | - | 4 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **3** | **2** | **1** | **14** |

## సంగ్రహణాత్మక మదింపు - 2-8వ తరగతి

| క్ర.సం | విభాగం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూగోళశాస్త్రం | 1 | - | 1 | 2 | 1 | 1 | 6 |
| 2 | చరిత్ర | 2 | - | - | - | 1 | - | 3 |
| 3 | పౌరశాస్త్రం | 1 | 1 | - | 1 | - | - | 3 |
| 4 | అర్థశాస్త్రం | 1 | - | 1 | - | - | - | 2 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **2** | **3** | **1** | **14** |

## విద్యా ప్రమాణాల ఆధారంగా మదింపు పత్రం తయారీ - సూచనలు

సాంఘికశాస్త్రంలో 6 విద్యా ప్రమాణాలను నిర్దేశించుకోవటం జరిగింది. వాటిని దృష్టిలో ఉంచుకొని తగినన్ని ప్రశ్నలను ఈ క్రింద తెలిపిన విధంగా రూపొందించుకోవాల్సి ఉంటుంది.

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 1 | భావనల అవగాహన | • ముఖ్య భావనలు<br>• పోలికలు, సంబంధాలు<br>• భేదాలు చెప్పడం<br>• వర్గీకరించడం<br>• వివరించడం<br>• ఉదాహరణలివ్వడం<br>• కారణాలు చెప్పడం<br>• ప్రాముఖ్యతను గుర్తించడం మొదలగునవి |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. (సాధ్యమైనంత వరకు పాఠ్యపుస్తకంలోని Case Study సంఘటన / సన్నివేశంలను ఎంచుకోవాలి.) | • Case Study ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.<br>• సమాచారం ఆధారంగా వ్యాఖ్యానించడం<br>• ఒక అంశంపై సొంత అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం.<br>• చదివి తెలుసుకోవడం.<br>• జరిగిన దానిని వర్ణించి చెప్పడం<br>• విచక్షణ చూపడం<br>• క్రమానుగత మార్పులను పరిశీలించడం.<br>• ఆధారాలు, సాక్ష్యాల ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవడం.<br>• నిత్యజీవితంలో వినియోగాన్ని తెలపడం<br>• ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.<br>• సమగ్ర అవగాహనకు రావడం |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 3 | సమాచార నైపుణ్యాలు (విద్యార్థులచే ఏదైనా ఒక ప్రాజెక్టు పనిని ముందుగానే నిర్వహింపజేసి ఉండాలి. దానికి సంబంధించిన గ్రేడును నమోదు చేయాలి. సమాచారాన్ని సేకరించి పట్టికలు, జాబితాలలో నమోదు చేయడం, ఇచ్చిన పట్టికను / సమాచారాన్ని విశ్లేషించి ప్రశ్నలకు జవాబులివ్వడం వంటివి కూడా ఇవ్వవచ్చు). | • సర్వేలు, ఇంటర్వ్యూలు మొదలైన వాని ద్వారా సమాచారాన్ని సేకరించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించడం.<br>• సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడం.<br>• సందర్శనల నివేదికలను రూపొందించడం.<br>• సేకరించిన సమాచారం ఆధారంగా పరిస్థితులను అవగాహన చేసుకుని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.<br>• పట్టికలు, జాబితాలు రూపొందించడం.<br>• నమూనాలు, పాటలు, నాణేలు, చిత్రాలు మొదలైన వానిని సేకరించడం.<br>• ప్రముఖ వ్యక్తుల గురించి సేకరించిన సమాచారం ఆధారంగా జీవిత చరిత్రలు తయారు చేయడం. |
| 4 | సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | • సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన<br>• ప్రభావాన్ని గుర్తించడం<br>• నిర్ధారణకు రావడం.<br>• ప్రశ్నించే విధానం<br>• సంబంధాలు గుర్తించడం.<br>• కారణాలను తెలుసుకోవడం, గుర్తించడం.<br>• అభిలషణీయ విలువలను ఆచరించడం.<br>• హేతుబద్ధమైన వాదనలు చేయగలగడం. |
| 5 | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | • పటాన్ని గీయడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో గుర్తించడం<br>• చిత్రాలను అవగాహన చేసుకోవడం.<br>• చిత్తు పటాలు గీయడం.<br>• వాస్తవ దూరం పటంలో దూరం పట్ల అవగాహన |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 6 | ప్రశంస మరియు సున్నితత్వం | • విలువలను, ఆదర్శాలను పాటించడం.<br>• మానవత్వాన్ని చూపడం.<br>• సాంప్రదాయాలను గౌరవించడం.<br>• భారతీయ ఔన్నత్యానికి గర్వించడం.<br>• కళలు, సంస్కృతులలోని వైవిధ్యాన్ని ప్రశంసించడం.<br>• మంచి సాహిత్యాన్ని ఆస్వాదించడం.<br>• సామాజిక ఆస్తులను, కట్టడాలను పరిరక్షించడం.<br>• ప్రశంస, అభినందన వ్యక్తపరచడం. |